సంపుటి :02 సంచిక :244 పేజీలు :06
వెల ₹5
# అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people
గురువారం 04, నవంబర్ 2025

ఎన్నికల సిబ్బందికి

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

04







## గొర్రెల చోరీ ముఠా ఆటకట్టు

- నలుగురు ముఠా.. వారికి సహకరించిన మాంస వ్యాపారి అరెస్ట్
- జల్సాల కోసం అలవాటు పడి వక్రదారి
- గతంలో జైళ్లకు వెళ్లినా మారని తీరు
- వారి నుంచి రూ.1.60 లక్షల సొత్తు రికవరీ
- వివరాలు వెల్లడించిన ఏసీపీ వెంకటేశ్


04

## రేపు నర్సంపేటకు సీఎం

- అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభానికి సర్వం సిద్ధం
- పాకాల రోడ్డులో బహిరంగ సభకు ఏర్పాట్లు

02






02

# ఉండీ లేనట్టు అంటీముట్టనట్టు

## పంచాయతీ ఎన్నికల్లో కనిపించని ఉత్సాహం

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు ఈసారి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధాన పార్టీల నేతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సాధారణంగా స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకునే ముఖ్య నాయకులు ఈసారి మాత్రం ప్రచారానికి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తున్నది. నిధుల సమీకరణ గురించి వారు ప్రత్యేకంగా పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఒకప్పుడు నిధుల సమీకరణ గురించి పట్టించుకోకున్న కనీసం నైతికపరమైన మద్దతు అన్న ఇచ్చేవారని ఇప్పుడు అది కూడా లేదనే విమర్శలున్నాయి. వారికి ప్రస్తుతం నియోజకవర్గాల పునర్విభజన భయం, మహిళా రిజర్వేషన్ల ఆందోళన తీవ్రంగా వేధిస్తోంది. ఈ పరిస్థితులు ప్రధాన పార్టీల శ్రేణుల్లో నిరుత్సాహాన్ని నింపుతున్నాయి. - అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- పెద్ద నాయకుల్లో ఎవరికి వారిలోనే నిరుత్సాహం
- వారిని వెంటాడుతున్న నియోజకవర్గాల పునర్విభజన అంశం
- ఇప్పుడు డబ్బులు పెడితే.. ఉపయోగమా కాదా అన్న సందిగ్ధం
- కేడర్ ను బలోపేతం చేసినా ఫలితం ఉంటుందా అనే అనుమానం
- మరోవైపు చట్టసభల్లో మహిళలకు 33శాతం కోటాపైనా సంశయం
- మొత్తానికి పార్టీ పనులకు దూరం.. అంతంతమాత్రంగా ప్రచారం

## రెండో రోజూ ఎదురుకాల్పులు

బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 19 మందికి చేరిన మృతుల సంఖ్య

05



బందోబస్తు ఏర్పాట్లను

## పరిశీలించిన సీపీ

సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేట పర్యటన సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్, రెవెన్యూ అధికారులతో ముఖ్య మంత్రి పర్యటించే ప్రదేశాలను గురువారం సందర్శించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సమీక్ష జరిపారు. ముఖ్యంగా సభాస్థలి వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి ముఖ్యమంత్రి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు.

02



# ఉండీ లేనట్టు.. అంటీముట్టనట్టు..!

- పంచాయతీఎన్నికల్లో కనిపించని ఉత్సాహం
- పెద్ద నాయకుల్లో ఎవరికి వారిలోనే నిరుత్సాహం
- వారిని వెంటాడుతున్న నియోజకవర్గాల పునర్విభజన అంశం
- ఇప్పుడు డబ్బులు పెడితే.. ఉపయోగమా కాదా అన్న సందిగ్ధం
- కేడర్ ను బలోపేతం చేసినా ఫలితం ఉంటుందా అనే అనుమానం
- మరోవైపు చట్టసభల్లో మహిళలకు 33శాతం కోటాపైనా సంశయం
- మొత్తానికి పార్టీ పనులకు దూరం.. అంతంతమాత్రంగా ప్రచారం



అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు ఈసారి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధాన పార్టీల నేతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సాధారణంగా స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకునే ముఖ్య నాయకులు ఈసారి మాత్రం ప్రచారానికి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తున్నది. నిధుల సమీకరణ గురించి వారు ప్రత్యేకంగా పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఒకప్పుడు నిధుల సమీకరణ గురించి పట్టించుకోకున్న కనీసం నైతికపరమైన మద్దతు అన్న ఇచ్చేవారని ఇప్పుడు అది కూడా లేదనే విమర్శలు న్నాయి. వారికి ప్రస్తుతం నియోజకవర్గాల పునర్విభజన భయం, మహిళా రిజర్వేషన్ల ఆందోళన తీవ్రంగా వేధిస్తోంది. ఈ పరిస్థితులు ప్రధాన పార్టీల శ్రేణుల్లో నిరుత్సాహాన్ని నింపుతున్నాయి.

## - ఎన్నో అనుమానాలు

ప్రస్తుతం ఒక నియోజవర్గంలోని మండలాలు వేర్వేరు జిల్లాలో ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా తమ నియోజకవర్గాలు విడిపోతే, మళ్లీ పాత రిజర్వేషన్ ఉండకపోవచ్చు.. అప్పుడు మనం ఇప్పుడు కష్టపడినదంతా బూడిదలో పోసిన పన్నీరవుతుందనే అనుమానం వారిని వేధిస్తున్నది. అంతేకాదు ఉమ్మడి జిల్లాలో కొత్తగా మరో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఇదే జరిగితే భౌగోళికంగా నియోజకవర్గ స్వరూపం మారిపోవచ్చు. అప్పుడు తమ హవా తగ్గుతుందనే ఆందోళన వారిని పంచాయతీ ఎన్నికల ప్రచారం నుంచి వెనకడుగు వేసేలా చేస్తోంది. పైగా ఒక నేత తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని మండలాలు కాకుండా, పక్కనేఉన్న మరో నియోజకవర్గానికి చెందిన మండలాలు తన నియోజకవర్గంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఈ గందరగోళ పరిస్థితుల మధ్య, ప్రభుత్వం కూడా నియోజకవర్గాలను జిల్లాల సరిహద్దుల్లోనే ఉంచేలా యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒక అసెంబ్లీ నియోజకవర్గం పూర్తిగా ఒకే జిల్లాలో ఉండాలన్న ఆకాంక్ష బలంగా ఉంది. ఒకవేళ ప్రభుత్వ ఆలోచన కార్యరూపం దాల్చితే, ప్రస్తుత నియోజకవర్గాల స్వరూపం మారే అవకాశం ఉంది. ఈ అనిశ్చితి ప్రధాన నేతలను ప్రచారానికి, పల్లెల్లో తిరగడానికి ఇష్టపడకుండా చేస్తోంది.

## - ఉదాహరణకు..

గత పంచాయతీ ఎన్నికల్లో నాటి అధికార పార్టీ బీఆర్ఎస్ ఏకగ్రీవం కోసం ఎంతో కృషి చేసింది. ఆ పార్టీ నేతలు ఎంతో పని చేశారు. అలా రాష్ట్రంలో ఎన్నో పంచాయతీలను ఏకగ్రీవం చేసుకున్నారు. ఒక నేత పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరు ముగ్గురు పోటీలోకి దిగుతున్నారంటే.. అందరికీ నచ్చజెప్పి బుజ్జగించే పరిస్థితి ఉండేది. రెబల్స్ బెడద లేకుండా, మున్ముందు పార్టీ అవకాశాలు కల్పిస్తుందని నచ్చజెప్పి ఒక అభ్యర్థిని రంగంలోకి దింపేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. నాటి ఎమ్మెల్యేలు ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాతే వారే ఇప్పుడు ఆయా నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జులుగా పనిచేస్తున్నారు. వారంతా ఇలాగే వ్యవహరిస్త ున్నారనే విమర్శలున్నాయి. అలాగే ఉదాహరణకు వర్ధన్నపేట నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో ఉంది. పాలకుర్తి నియోజకవర్గమైతే ఏకంగా మూడు జిల్లాల పరిధిలో ఉంది. పరకాల, స్టేషన్ ఘణపురం, భూపాలపల్లి వంటివి కూడా రెండు జిల్లాల పరిధిలో ఉన్నాయి. మరికొన్ని నియోజకవర్గాలదీ ఇదే పరిస్థితి. మున్ముందు నియోజకవర్గాలు ఒకే జిల్లాలో ఉండాలనే ప్రభుత్వ సంకల్పం సాకారమైతే అప్పుడు.. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలు ఏమైపోతాయి? తమ ఇప్పటి కష్టమంతా ఏమైపోతుందన్న భయం ప్రధాన పార్టీలను వెంటాడుతున్నది.

## - మహిళల కోటా భయం

కేంద్ర ప్రభుత్వం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెబుతోంది. ఈ రిజర్వేషన్ కూడా సాకారమైతే, తమకు వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కే అవకాశం మరింత తగ్గిపోతుందని నాయకులు భయపడుతున్నారు. పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు రెండూ ఒకేసారి వస్తే తమ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని చాలామంది నేతలు భావిస్తున్నారు. అందుకే పంచాయతీ ఎన్నికల్లో ఉత్సాహం చూపడం లేదు. ఈ పరిస్థితులు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రధాన పార్టీల నాయకులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కొందరు ముఖ్య నేతలు పంచాయతీ ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. పార్టీ అభ్యర్థుల కోసం డబ్బుల సమీకరణకు ముందుకు రావడం లేదు. గ్రామాల్లో పార్టీ శ్రేణుల్లో జోష్ నింపే ప్రయత్నం చేయడం లేదు. స్థానిక నాయకులు, కార్యకర్తలు తమ ప్రధాన నేతల అనాసక్తితో నిరాశ చెందుతున్నారు. ఇది గ్రామస్థాయి ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.



# స్థానిక సమరం

## రేపు నర్సంపేటకు సీఎం రేవంత్ రెడ్డి

- అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభానికి సర్వం సిద్ధం
- పాకాల రోడ్డులో బహిరంగ సభకు ఏర్పాట్లు



అక్షరదర్బార్, నర్సంపేట : జిల్లాల పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి రానున్నారు. ఆయన ఇక్కడ వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ప్రజా పాలన వారోత్సవాలను పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల ఒకటి నుంచి జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఇప్పటికే రోజుకో జిల్లా చొప్పున మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్, ఆదిలాబాద్ లో పర్యటించిన ఆయన గురువారం వరంగల్ జిల్లాలోని నర్సంపేటకు రానున్నారు. ఈ నేపథ్యంలో నర్సంపేట పట్టణంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం ఏర్పాట్లు జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొద్దిరోజుల నుంచి స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సుమారు రూ.1000 కోట్లతో జరిగే అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారని అధికార పార్టీ నేతలు ప్రకటించారు. అభివృద్ధి కార్యక్రమాల అనంతరం ముఖ్యమంత్రి ఇక్కడి పాకాల రోడ్డులోని మెడికల్ కళాశాల వద్ద గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. సభ సక్సెస్ కోసం జన సమీకరణకు అధికార పార్టీ నేతలు పక్కా ప్రణాళికలు రూపొందించారు. సీఎం పర్యటన సందర్భంగా నర్సంపేట పట్టణంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతూ అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, హోర్డింగ్ లను ఏర్పాటు చేశారు. అయితే ఇన్నాళ్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి గ్యాప్ ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి దొంతి మాధవరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నర్సంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన జరగనుండటం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. సీఎం పర్యటన కోసం పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

### బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేట పర్యటన సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్, రెవెన్యూ అధికారులతో ముఖ్య మంత్రి పర్యటించే ప్రదేశాలను గురువారం సందర్శించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సమీక్ష జరిపారు. ముఖ్యంగా సభాస్థలి వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి ముఖ్యమంత్రి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు.



# పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని
- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీసీ ద్వారా సమీక్ష




అక్షరదర్బార్, హనుమకొండ: పంచాయతీ ఎన్నికలను నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో నామినేషన్ల స్వీకరణ, ఫిర్యాదుల పరిష్కారం, ఏకగ్రీవ స్థానాల ప్రకటన, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు వంటి అంశాలను సమీక్షించారు. ఏకగ్రీవ గ్రామాలలో ఉప సర్పంచ్ ఎన్నికలు నిబంధనల ప్రకారం జరగాలని, సర్పంచ్ స్థానాలకు ఫారం–10 ప్రకారం ఫలితాలు ప్రకటించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన వెంటనే స్టేజ్–2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎన్నికల సమయంలో అక్రమంగా నగదు, మద్యం, ఆభరణాల రవాణా జరుగుతుందనే సమాచారం వస్తే నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకోవాలని అదనపు డీజీపీ మహేష్ భగవత్ చెప్పారు. జిల్లావారీ నివేదికల్లో భాగంగా హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్, మొదటి రెండు విడతల్లో నామినేషన్లు పూర్తయ్యాయని, మూడో విడత కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో 5 సర్పంచ్ స్థానాలు, 153 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని, ఫారం–10 జారీ చేసినట్లు వివరించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసిన కొందరి చిరునామాల నిర్ధారణ కొనసాగుతోందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్, ఓటరు స్లిప్పుల పంపిణీని వేగవంతం చేయాలని, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో డీసీపీ దారా కవిత, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లాస్థాయి పంచాయతీ, గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల రేట్లు పెంచాలి

**ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్**

అక్షర దర్బార్, కేసముద్రం : సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్లు పెంచాలని ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ లోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ...ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యవసర సరుకులను సకాలంలో హమాలి కార్మికులు చేరవేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుకూలంగా




ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలి రేట్లు పెరుగనున్నయని అన్నారు. ప్రభుత్వం మరియు పౌర సరఫరా సంస్థ అధికారులతోని జరిగిన ఒప్పందం డిసెంబర్ 25 తోని ముగుస్తుందని అన్నారు. కార్యక్రమంలో హమాలి యూనియన్ అధ్యక్షుడు వడ్డే బోయిన లక్ష్మీ నరసయ్య, మంచాల శ్రీను, నగేష్, తాటికాయల యాకయ్య, బొంత రాజు, సాయి, గణేష్, నరేష్, రవి,బిద్దు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

**రామతీర్థం సర్పంచ్ అభ్యర్థి పొదిల వసంత శోభన్**



అక్షర దర్బార్, నల్లబెల్లి : రామతీర్థం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పొదిల వసంతను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు అవకాశమిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామ సమస్యల పరిష్కారానికి శ్రమిస్తానని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆమె గ్రామస్తులను కోరారు. పార్టీ అభ్యర్థిగా తనను ఖరారు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# గ్రామాభివృద్ధికి పాటుపడాలి

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



అక్షర దర్బార్, భూపాలపల్లి : గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్‌లకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. గణపురం మండలం బుద్దారం గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ విడిదినేని శ్రీలత–అశోక్ దంపతులు, రేగొండ మండలం కొత్తపల్లి(బి) సర్పంచ్ బూతం రజిత–రమేష్ దంపతులు, వార్డు సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్పంచ్‌లకు శాలువాలు కప్పి అభినందించారు. గ్రామ ప్రజల ఐక్యతతో సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభివృద్ధికి మంచి సూచిక అని పేర్కొన్నారు. మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, విద్యా–ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అవసరమైన ప్రతి విషయంలో తాను పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇక బుద్దారం గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కొమురాజు భద్రయ్య కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కండువా కప్పి ఆయనకు ఆహ్వానం పలికారు.



# అవగాహనతోనే ఆదర్శ సమాజ నిర్మాణం

**జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. రాజా**

అక్షర దర్బార్, ములుగు ప్రతినిధి : ములుగు జిల్లా జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏఎస్ఎస్, కేజీబీవీ పాఠశాలల్లో బాలికల కోసం మెన్స్ట్రువల్ హైజీన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు మాసిక శుద్ధి ప్రాముఖ్యత, పరిశుభ్రత పాటించాల్సిన విధానంపై అవగాహన కల్పించి, శానిటరీ ప్యాడ్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ శిరీష, మాసికధర్మంపై ఉన్న అపోహలను తొలగించుకోవాలని, ధైర్యంగా విద్యను కొనసాగించాలని తెలిపారు. కార్యక్రమం ద్వారా బాలికల్లో అవగాహన పెంపొందించడం, మాసిక సమయంలో పాఠశాలకు రాకుండా ఉండే సమస్యను తగ్గించడం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.



# ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

**ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

అక్షర దర్బార్, వరంగల్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం అవసరమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలకు చెందిన యువకులు చుక్క ప్రశాంత్ నాయకత్వంలో ఎంసిపిఐ(యు) ప్రజా సంఘాలలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడిన పెద్దారపు రమేష్, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వాలు మౌలిక వసతుల అభివృద్ధి చేయాల్సిన సమయంలో అవినీతి, అవకాశవాద రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయని విమర్శించారు. శ్రమజీవులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజా పోరాటమే మార్గమని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో హామీలను నిలబెట్టుకోని పాలక పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చుక్క ప్రశాంత్‌తో పాటు ప్రాంతానికి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరారు. పార్టీ నాయకులు గోనె కుమార స్వామి, నల్లా ప్రతాప్, కన్నం వెంకన్న, మంద రవి, కుసుంబ బాబూరావు, మాలోత్ సాగర్, విద్యార్థి నాయకులు జన్ను రమేష్, మార్త నాగరాజు పాల్గొన్నారు.

# సిఎస్ఐ స్కూల్ పూర్వ వైభవానికి ముందడుగు

అక్షర దర్బార్,పరకాల: ఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల పూర్వ వైభవ పునరుద్ధరణకు అడహాక్ కమిటీ ప్రతినిధులు బుధవారం సిఎస్ఐ కరీంనగర్ డయాసిస్ పెద్దలను కలిసి పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. మౌలిక సదుపాయాల మెరుగుదల, తెలుగు మీడియంను ఇంగ్లీష్ మీడియంగా మార్చడం, నిధుల సేకరణ కోసం బ్యాంక్ జాయింట్ అకౌంట్ అనుమతి వంటి అంశాలను సమావేశంలో ప్రస్తావించారు. పాఠశాల పునర్వైభవానికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడాన్ని డయాసిస్ పెద్దలు అభినందించారు. నాలుగు రోజులలో బ్యాంక్ అకౌంట్ అనుమతి, ఇంగ్లీష్ మీడియం ప్రారంభానికి సంబంధించి విద్యాశాఖకు లేఖ పంపి



స్తామని హామీ ఇచ్చారు. విజన్–2028 కింద విద్యార్థుల సంఖ్య పెంపు, పూర్వ విద్యార్థుల సహకారాన్ని ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో చైర్మన్ ప్రతేష్ బాబు కురియన్, కాజీపేట రవీందర్, చోల్లేటి సునేందర్, బి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన చల్లా

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చెరుకుపల్లి వెంకట రెడ్డి తల్లి సరోజన మృతి చెందారు. కాగా, విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి సరోజన పార్థీవ దేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు ఉన్నారు.



# శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్స్ అందజేత

అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు "నాసా కిట్స్" ను డీఎస్పీ సంపత్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నాసా ప్రాజెక్టు "స్పేస్ కాలనీ వాయుపుత్ర" లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అంతరిక్షంపై చిన్న వయసులోనే అవగాహన పెంచే కార్యక్రమాలను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ టెక్నాలజీ వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులు కొత్త పరిజ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలని సూచించారు. భూమి నివాసయోగ్యం కాని పరిస్థితుల్లో అంతరిక్ష వాతావరణంపై అవగాహన పెంచుకోవడం అవసరమని పేర్కొన్నారు. తర్వాత నాసా ప్రత్యేకంగా తయారు



చేసిన టీ షర్టులు, పెన్, నోట్బుక్‌లను విద్యార్థులకు అందజేసి వారిని ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ స్వామి, నాసా ఇన్‌చార్జ్ గణపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా భారత నౌకాదళ దినోత్సవం

అక్షర దర్బార్,నర్సంపేటరూరల్ : లక్నేపల్లి బాలాజీ టెక్నో స్కూల్లో భారత నౌకాదళ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీ పదో బెటాలియన్ ఆదేశాల మేరకు ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్ ఎం.డీ రియాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ క్యాడెట్స్ వివిధ విన్యాసాలు ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత త్రివిధ దళాల్లో నావికాదళం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద నావికాదళంగా 55 వేలకు పైగా సిబ్బందితో భారత్ గర్వకారణమని పేర్కొన్నారు. దేశ రక్షణతో పాటు ప్రకృతి వైపరీత్యాల సమయంలో మానవతా సేవలు అందించడంలో కూడా నౌకాదళం ముందుంటుందని గుర్తు చేశారు.

# కరాటే పోటీల్లో గీతాంజలి విద్యార్థి ప్రతిభ



అక్షర దర్బార్,నర్సంపేట : ఖిజామీ మార్షల్ ఆర్ట్స్ నిర్వహించిన 9వ ఇంటర్ స్కూల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్–2025 లో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని పి. సమన్విత అత్యంత ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ విద్యార్థినిని అభినందిస్తూ, కరాటే వల్ల శారీరక దృఢత్వం, ఏకాగ్రత శక్తి పెరుగుతాయని, ఇది విద్యలో కూడా మెరుగైన ఫలితాలకు దోహదం చేస్తుందని అన్నారు. పాఠశాల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు తగిన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా సమన్వితను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నేర్చుకున్న నైపుణ్యాలను సమాజ ప్రయోజనాలకు వినియోగించాలని విద్యార్థులకు సూచించారు.



# జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు దుగ్గొండి విద్యార్థిని

అక్షర దర్బార్, దుగ్గొండి: జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీలకు దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని యాదగిరి సహస్ర ఎంపికైంది. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీల్లో మొదటి స్థానం సాధించిన సహస్ర, ఈ నెల 1–3 తేదీల్లో కామారెడ్డి జిల్లా జుక్కల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 30 కేజీల విభాగంలో బంగారు పతకం గెలుచుకుంది. ఆమె న్యూ ఢిల్లీలో జనవరి 10 నుండి జరగనున్న జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొననుంది. అలాగే సహస్ర అన్న యాదగిరి తేజన్ 52 కేజీల విభాగంలో రెండో స్థానం సాధించాడు. ఇద్దరినీ ఉమ్మడి వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్, జడ్పిహెచ్ఎస్ ఇంచార్జ్ హెడ్‌మాస్టర్, పీడీ ఐలయ్య అభినందించారు. కార్యక్రమంలో సుధాకర్, ప్రమోద్, శ్రీధర్, శంకర్, చాందు పాషా పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిపై అవగాహన

## సోషల్ మీడియా పోస్టులపై కఠిన చర్యలు



అక్షర దర్బార్, టేకుమట్ల: పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో టేకుమట్ల వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ప్రజలకు ఎస్సై సుధాకర్ అవగాహన కల్పించారు. గ్రామాలను సందర్శించిన అధికారులు, ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ ఏమి చేయాలి, ఏమి చేయకూడదన్న అంశాలను స్పష్టంగా వివరించారు. అధికారులు మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తులను అవమానించే పోస్టులు, వర్గాల మధ్య వివాదాలను రేపే విధంగా మెసేజ్‌లు పంచుకోవడం పూర్తిగా నిషేధించబడినట్లు తెలిపారు. వారిపై కఠినంగా కేసులు నమోదు చేసి చర్యలు తప్పవని హెచ్చరించారు.అదే విధంగా, ఎవరి రాజకీయ సమావేశాలు, ప్రచార ర్యాలీలు, డీజే మైక్ వినియోగం, వాహనాల ర్యాలీలు నిర్వహించాలన్నా ముందుగా ఎమ్మార్వో అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని చెప్పారు. లేకుండా జరిగే ప్రచార కార్యక్రమాలు కూడా ఎన్నికల నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడతాయని అధికారులు స్పష్టం చేశారు.


www.aksharadarbar.com
అక్షర దర్బార్ Voice of the people

# గొర్రెల చోరీ ముఠా ఆటకట్టు

- నలుగురు ముఠా.. వారికి సహకరించిన మాంసం వ్యాపారి అరెస్ట్
- జల్సాల కోసం అలవాటు పడి వక్రదారి
- గతంలో జైళ్లకు వెళ్లినా మారని తీరు
- వారి నుంచి రూ.1.60 లక్షల సొత్తు రికవరీ
- వివరాలువెల్లడించిన ఏసీపీ వెంకటేశ్



అక్షరదర్బార్, గీసుకొండ: గ్రామీణ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను వరంగల్ జిల్లా గీసుగొండ పోలీసులు అరెస్టు చేశారు. ముఠాలో నలుగురు నేరస్తులతో పాటు, వారికి సహకరించిన ఒక మాంస వ్యాపారి కూడా ఉన్నాడు. వీరి నుంచి పోలీసులు మొత్తం రూ. 1,60,000 నగదు రికవరీ చేశారు. మామూనూర్ ఏసీపీ వెంకటేశ్ గురువారం మీడియాకు వివరాలను వెల్లడించారు. ఐదుగురు నిందితులు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందినవారు. ముగ్దుంపురం ప్రాంతానికి చెందిన బాదవత్ సాయి చరణ్ అలియాస్ సిద్దు, వరంగల్ నగరం పోచమ్మమైదాన్ నివాసి గౌస్ పాషా, కాశీబుగ్గ నివాసి కోట విశ్వతేజ ఈ ముఠాలో ప్రధాన పాత్ర పోషించారు. వీరికి సహకరించిన రాయపురం సాయి, మాంస వ్యాపారి అంగడి వెంకన్న ఇద్దరూ వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందినవారు. నిందితులంతా వేర్వేరు ప్రాంతాల్లో ఉండి, ఒకరికొకరు సహకరించుకుంటూ నేరాలకు పాల్పడటం గమనార్హం. జల్సాల కోసం డబ్బు సంపాదించేందుకు అలవాటు పడిన వీరు, గతంలో తాళం వేసిన ఇళ్లల్లో చోరీలు, ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడి పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చారు. పదే పదే ఇళ్లల్లో చోరీల ద్వారా పట్టుబడుతుండటంతో, తమ పంథాను మార్చుకోవాలని నిర్ణయించుకున్నారు. గ్రామాల్లోని గొర్రెలను చోరీ చేసి, వాటిని సులభంగా విక్రయించడం ద్వారా త్వరగా డబ్బు సంపాదించవచ్చని భావించారు.

## - ముందుగానే రెక్కీ

వారి ప్రణాళిక ప్రకారం, నిందితులు ముందుగా గ్రామాల్లో రెక్కీ నిర్వహించేవారు. ఆ తర్వాత, రాత్రి సమయాల్లో సెల్ఫ్ డ్రైవ్ కార్లను కిరాయికి తీసుకొని వచ్చి, గొర్రెలను దొంగిలించి కారులో ఎక్కించుకుని పారిపోయేవారు. చోరీ చేసిన గొర్రెలను వారు వర్ధన్నపేట ప్రాంతానికి చెందిన మాంస వ్యాపారి అంగడి వెంకన్నకు విక్రయించి సొమ్ము చేసుకునేవారు. ముఠా గీసుగొండ, మామూనూర్, మిల్స్ కాలనీ, మడికొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో నాలుగు గొర్రెల దొంగతనాలతో పాటు, కొమ్మాల గ్రామంలో ఒక ఇంట్లో రూ.1,05, 000, బొల్లికుంట గ్రామంలో మరికొంత డబ్బు చోరీ చేసినట్లు పోలీసులు ధృవీకరించారు. గొర్రెల చోరీలపై ఫిర్యాదులు రావడంతో గీసుగొండ పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. టెక్నాలజీని వినియోగించి నిందితుల కదలికలపై నిఘా ఉంచారు. ఈరోజు ఉదయం ఉకల్ హవేళి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలలో అనుమానాస్పదంగా వస్తున్న రెండు కార్లను ఆపి తనిఖీ చేయగా, కార్లలో గొర్రెల మలం, జుట్టు ఆనవాళ్లు కనిపించాయి. దీంతో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు నేరాలకు పాల్పడినట్లు అంగీకరించారు. వారి నుంచి రూ.1,60,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఇన్‌స్పెక్టర్ డి విశ్వేశ్వర్, ఎస్ఐ కె కుమార్, ఇతర సిబ్బందిని మామూనూర్ ఏసీపీ అభినందించారు.

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

## - జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్




అక్షరదర్బార్, ములుగు: పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ రాణి కుముదిని గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాల్లో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్లపై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8న, రెండవ విడత వారికి 12న, మూడవ విడత వారికి 15న ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీపీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాట్రపల్లి అభివృద్ధిలో భాగస్వాములం అవుదాం

## - సర్పంచ్ అభ్యర్థి పాల్వాయి వెంకట్ రెడ్డి



అక్షర దర్బార్, కేసముద్రం : కాట్రపల్లి ఊరు అభివృద్ధిలో అందరం భాగా స్వాములవుదామని సర్పంచ్ అభ్యర్థి పాల్వాయి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. గతంలో పనిచేసిన వ్యక్తులు అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని, గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, మంచి నీళ్లు తదితర సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని వివరించారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరిచేందుకు తాను కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నానని తనను ఆదరించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో దస్రు నాయక్, జల్లె యాకాంబరం,పుట్ట ప్రభాకర్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధి




- నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రతి డివిజన్ లో పార్టీలకు అతీతంగా చరిత్రలో నిలిచే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన 4వ డివిజన్ అక్షర కాలనీ, యాదవ నగర్, 9 డివిజన్ గణేష్ నగర్ లో సూమరు రూ.1.20 కోట్లతో సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ లు, పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా వార్డులో స్థానిక ప్రజలతో కలిస్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించిన దృష్ట్యా స్థానికులు ఎమ్మెల్యేను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం, ప్రతి పనిని త్వరగతిన పూర్తిచేసేలా అధికార యంత్రంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి డివిజన్ లో అభివృద్ధి పర్యటనలు చేస్తున్న క్రమంలో ప్రజలనుంచి విశేష ఆదరణ కనిపిస్తుందని చెప్పారు. ఇటీవల జరిగిన కౌన్సిలులో సుమారు రూ.30 కోట్ల ప్రతిపాదనలు చేశానని, జీడబ్ల్యూఎంసీ పరిధిలో గతంలో కంటే మెరుగైన సౌకర్యాలు, సంక్షేమాలు, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. వచ్చే



నెలలోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు మొదలుకానున్నాయని వెల్లడించారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాల విషయంలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, నాణ్యత ప్రమాణాల్లో తేడావస్తే అధికారులు, సంబధిత వ్యక్తులపై చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రెండో రోజూ ఎదురుకాల్పులు

- బీజాపూర్ ఎన్ కౌంటర్ లో 19 మందికి చేరిన మృతుల సంఖ్య



అక్షరదర్బార్, బీజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో మృతుల సంఖ్య భారీగా పెరిగింది. బుధవారం మొదలైన ఈ ఎదురు కాల్పుల్లో తొలిరోజు 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. అనంతరం కొనసాగిన కూంబింగ్ గురువారం నాటికి మృతిచెందిన మావోయిస్టుల సంఖ్య 19 మందికి చేరింది. అలాగే తొలిరోజు ఎదురుకాల్పుల్లో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ జవాన్లు వీరమరణం పొందిన సంగతి తెలిసిందే. ఘటనా స్థలాల్లో జవాన్లు పెద్దఎత్తున ఆయుధాలు, పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. జవాన్ల మృతదేహాలను గురువారం బీజాపూర్‌లోని పోలీసు క్యాంపునకు తీసుకువచ్చారు. అక్కడ పోలీసు, జిల్లా ఉన్నతాధికారులు అమర జవాన్లకు నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. తాజా ఎన్‌కౌంటర్ ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య నెలకొన్న ఉద్రిక్తతకు అద్దం పడుతోంది.



## హోంగార్డ్ రైసింగ్ డే వేడుకలు.

- ప్రారంభించిన ఎస్పీ సంకీర్త్

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 63వ హోం గార్డ్ రైజింగ్ డే సందర్భంగా వాలీబాల్ క్రీడలను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హోం గార్డ్ల కోసం నిర్వహించే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మానసిక ఉల్లాసం, జట్టు స్ఫూర్తి, శారీరక దృఢత్వం మరియు సేవాభావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం వనం మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మొక్కలను నాటారు

## బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు

అక్షర దర్బార్ ,మొగుల్లపల్లి: మొగుళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ  సీనియర్ నాయకులు ముదిరాజ్ మండల ప్రెసిడెంట్ రావిశెట్టి రమేష్, సర్పంచ్ అభ్యర్థి రావిశెట్టి రజిత, కందుల సమ్మయ్య,బత్తిని శ్రీహరి, బత్తిని రాజు, అడ్డూరి రాజేందర్,మూడే సాంబ శివ రావు,బండారి రాకేష్ తదితరులు గురువారం కాంగ్రెస్ పార్టీని వీడి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే



గండ్ర వెంకట రమణా రెడ్డి  సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బిఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించారు.

## అభివృద్ధి చేశాను.. ఆశీర్వదించండి

- మొట్లపల్లి సర్పంచ్ అభ్య నరహరి వెంకట్ రెడ్డి

అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: మొట్లపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని మొగుళ్ళపల్లి మండలం మొట్ల పల్లి సర్పంచ్ అభ్యర్థి నరహరి వెంకట్ రెడ్డి తెలిపారు, గురువా రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామం లో వైకుంఠధామం పల్లె ప్రకృతి వనం విద్యార్థులకు లేబరేటరీ వీధి దీపాలు తో పాటు 2023 వ సంవత్సరంలో జాతీయస్థాయి ఉత్తమ గ్రామ పం చాయతీగా ఎంపికై రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తేవడానికి కృషి చేశానని జయశంకర్ భూపాల పల్లి జిల్లాలోని ఆదర్శ గ్రామంగా మొట్లపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దామని ఆయన తెలిపారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేయడానికి ప్రజలు మరొకసారి సర్పంచిగా గెలిపించి ఆశీర్వదించాలని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు,





## పాఠశాలకు జాతీయ నాయకుల చిత్రాలు బహూకరణ

అక్షర దర్బార్, మహబూబాబాద్ : ఎంపీజీపీఎస్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయిని సత్యవతి తమ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా గొప్ప దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆమె పాఠశాలకు రూ. 10 వేల విలువైన జాతీయ నాయకుల ఫొటోలను బహూకరించారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయురాలిగా ఉంటూనే ఇలాంటి అద్భుతమైన సహకారం అందించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య రాంజీనాయక్.. సత్యవతిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు జాతీయ నాయకుల చరిత్ర, స్ఫూర్తిని తెలియజేయడంలో ఈ ఫోటోలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సత్యవతిని ఆదర్శంగా తీసుకుని, ఇతర దాతలు కూడా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, తమ వంతు సహాయం అందించాలని ప్రధానోపాధ్యాయులు రాంజీనాయక్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సంకా బద్రి నారాయణ, సత్యవతి, కిషన్, వరలక్ష్మి, లక్ష్మి, సృజన, కీర్తి తదితరులు పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు దాతృత్వం చూపిన సత్యవతికి ధన్యవాదాలు తెలిపారు.

## బోణీ కొట్టిన ఏకగ్రీవాలు..

వెంకటాపూర్–హైబోత్ పల్లిలో 6 వార్డు సభ్యుల ఎంపిక



అక్షర దర్బార్, పరకాల: స్థానిక సంస్థల ఎన్నికల వేళ పరకాల మండలంలో ఏకగ్రీవాల వరద జోరందుకుంది. లక్ష్మీపురం సెక్టర్‌కు చెందిన వెంకటాపూర్ గ్రామంలో నాలుగు వార్డులు, హైబోత్‌పల్లిలో రెండు వార్డులు పోటీ లేకుండానే ఖరారయ్యాయి.ఎంపీడీఓ విమల తెలిపిన వివరాల ప్రకారంవెంకటాపూర్ పంచాయతీలో 1వ వార్డుకు పొనగంటి కవిత, 3వ వార్డుకు దొగ్గేల రాజేందర్, 4వ వార్డు కుర్ల వెంకన్న, 6వ వార్డు సిలువేరు రజిత–రాఘువలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైబోత్‌పల్లి గ్రామ పంచాయతీలో 3వ వార్డు కంచ రమ్య, 5వ వార్డు కంచ ప్రమీలలు ఏకగ్రీవంగా నియామకం పొందారు.స్థానికంగా ఏకగ్రీవాల అభ్యర్థుల ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915